వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమయ్యారు. నేరేట్‌మెట్‌లో నవీన్, బాలాపూర్ పరిధిలో మహమ్మద్ షహీబాజ్ అన్సారీ, కామాటిపురా మహరాజ్‌గంజ్‌లో సుభా చంద్ అదృశ్యమయ్యారు. ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.


నవీన్

నిజాంపేట్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ప్రగతినగర్‌లోని చర్చి రోడ్డులోని సరానందిని ఎన్‌క్లేవ్‌లో ఉంటు డి.నవీన్(41) ప్రైవేట్ ఉద్యోగి. నవీన్ ఈనెల 24న నేరేట్‌మెట్‌లోని తన సోదరుడు సురేష్‌వీర్ నివాసానికి వెళ్లి సాయంత్రం వచ్చాడు. అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో తన అపార్టుమెంట్ నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికారు. ఫలితం లేకపోవడంతో బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలాపూర్ పరిధిలో బాలుడు..


మహమ్మద్ షహీబాజ్ అన్సారీ

పహాడిషరీఫ్ మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు తిరిగిరాలేదు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి షాజహాన్ కాలనీకి చెందిన ఎండీ ఫక్రుద్దీన్ కుమారుడు, మహమ్మద్ షహీబాజ్ అన్సారీ(15) ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి ఫక్రుద్దీన్ సోమవారం బాలాపూర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కామాటిపురా పరిధిలో వ్యక్తి..


సుభా చాంద్

మదీన, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి తిరిగిరాలేదు. ఒడిషాకు చెందిన సుభా చంద్ (40), సుప్రభ చంద్ భార్యాభర్తలు. వీరు ఏడాదిన్నర క్రితం నగరానికి వచ్చి వచ్చి కామాటిపురా పరిధిలోని మహరాజ్‌గంజ్‌లో నివాసముంటున్నారు. భార్యాభర్తలిద్దరూ చందులాల్ బారాదరిలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తుంటారు. ఈనెల 24న మధ్యాహ్నం భార్యాభర్తలు పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం సమయంలో సుభా చంద్ ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. భార్య సుప్రభ చంద్ భర్త కోసం చుట్టుపక్కల వెతికినా కనిపించకపోవడంతో కామాటిపురా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుభా చంద్‌కు మతిస్థిమితం సరిగా లేదని ఎస్‌ఐ రవీందర్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య


జస్ప్రీత్ సింగ్(ఫైల్)

రాజేంద్రనగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మానసిక వేదనతో బాధపడుతున్న ఓ యువకుడు ఆదివారం రాత్రి అత్తాపూర్ హుడా కాలనీ శ్మశానవాటికలో చెట్టుకు తలపాగాతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... రాజేంద్రనగర్ సర్కిల్ సిక్ చావునీ ప్రాంతానికి చెందిన హర్జీత్‌సింగ్, హర్వీందర్‌కౌర్‌కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మన్‌ప్రీత్‌సింగ్‌కు ఇటీవలనే ఓ హత్య కేసులో ఐదు సంవత్సరాల శిక్ష పడింది. అతడు జైలులో ఉన్నాడు. చిన్న కుమారుడు జస్ప్రీత్ సింగ్(19)కు నిషా పీల్చే అలవాటు ఉంది. వైట్‌నర్ లాంటివి పీలుస్తు మత్తులో ఉంటాడు. ఇటీవల అన్న మన్‌ప్రీత్‌సింగ్ జైలుకు వెళ్లడంతో మానసికంగా కృంగిపోయాడు. దానికి తోడు నిషా పీల్చే అలవాటు ఉండటంతో ఆదివా రం రాత్రి ఇంట్లో నుంచి బయట కు వెళ్లిన జస్ప్రీత్ సింగ్ హుడా కాలనీ శ్మశానవాటికకు వెళ్లి చెట్టుకు తలపాగాతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం మధ్యాహ్నం చూసిన స్థానికులు అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి వివరాలు సేకరించారు. ఆత్మహత్య చేసుకుంది జస్ప్రీర్ సింగ్‌గా గుర్తించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అప్పులు చేసిందని భార్యపై కత్తితో దాడి

జవహర్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): భర్తకు తెలియకుండా భార్య అప్పులు చేయడంతో కోపోద్రిక్తుడైన భర్త భార్యపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ సంతోష్‌నగర్‌లో మేడ ఇందిర భర్త పెద్దబ్బాయి, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. బతుకుదెరువు కోసం గుంటూరు జిల్లా నుంచి వలస వచ్చి భార్య ఇందిర(39) నాటుకోడి చికెన్ సెంటర్‌ను నిర్వహిస్తుండగా, భర్త పెద్దబ్బాయి లారీ డ్రైవర్. భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా భర్త పెద్దబ్బాయి మూడేళ్ళుగా కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇటీవల భార్యాభర్తల మధ్య సయోధ్య కుదరడంతో మూడు నెలలుగా కలిసి ఉంటున్నారు. భర్తకు తెలియకుండా భార్య ఇందిర నాలుగు లక్షల వరకు అప్పులు చేసింది. అప్పుల వారు ఇంటికి వస్తుండడంతో భార్య ఇందిరను నిలదీశాడు. ఈ క్రమంలో చికెన్ షాప్ వద్ద ఇద్దరూ ఉన్నపుడు మాటామాటా పెరిగి సోమవారం భార్యపై కత్తితో దాడిచేసి చేయిపై, తలమీద నరికాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమెను 108లో గాంధీ ఆస్పత్రి తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న రహ్మత్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు నరసింహారెడ్డి, అరుణ్, రాకేష్, కుమార్ తదితరులు


ఎల్లారెడ్డిగూడ గంగాధర్ భక్త సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో బస్తీ పెద్దలు


బంజారాహిల్స్‌లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన కామదహనం కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి

హోలీ సంబరాలు

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్ నగర్ నియోజకవర్గంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. వీధులన్నీ రంగుల మయంగా మారాయి. చిన్నాపెద్దా తేడాలేకుండా దాబాలపై డీజేలను ఏర్పాటు చేసుకొని స్టెప్పులు వేశారు.

బంజారాహిల్స్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లో ఈశన్య రాష్ట్రాలకు చెందిన వారు అధికంగా ఉండే కాలనీలో ఆవు పేడతో తయారు చేసి పిడకలు, ఇతర సామగ్రి వేసి పూజలు నిర్వహించిన అనంతరం దహన, హోలీ సంబరాలు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-12లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన కామ దహనంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను బీఆర్‌ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజ్ ఆధ్వర్యంలో కామదహనం అనంతరం దూలండి ఆడారు.

● **బోరబండ:** డివిజన్ పరిధిలోని సైట్-3 బస్తీల్లో ఆదివారం రాత్రి కాముని దహనం చేసిన అనంతరం విద్యార్థులు, యువతీ, యువకులు ఒకరిపై ఒకరు సహజ సిద్ధమైన రంగులను చల్లుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా చేసుకున్నారు. రాజ్‌నగర్‌లో పాలమూరు యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్ కె.మహేష్‌గౌడ్ యువతతో పాటు వేడుకలో పాల్గొన్నారు.

● **ఎర్రగడ్డ:** ఎర్రగడ్డ షిప్ ఆర్గనైజేషన్ అనాథాశ్రమం ఆధ్వర్యంలో చిన్న పిల్లలు హోలీ సంబరాలు చేసుకున్నారు. బీజేపీ నాయకురాలు దేరంగుల ప్రసన్న తన సహచరులతో సంబరాల్లో పాల్గొన్నారు.

● **అమీర్‌పేట:** మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మెంబర్ కోట నీలిమ, మాజీ ఎమ్మెల్యే, టీటీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస రావు డివిజన్ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మాజీ కార్పొరేటర్ శేషకుమారి నివాసంలో బీఆర్‌ఎస్ శ్రేణులు రంగులు చల్లుకుని హోలీ వేడకలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో కట్ట బలరాం, కూతురు నర్సింహ, బాస లక్ష్మి, కడవారి నాగలక్ష్మి, రాణికౌర్ పాల్గొన్నారు.


వెంకటగిరి యూత్ అసోషియేషన్ కాముడి దహన కార్యక్రమంలో బీజేపీ నాయకులు జ్ఞానేశ్వర్, పులిరామ్, సతీష్, నాగార్జున, శ్రీనివాస్, సందీప్, బానుతేజ, డీసీపీ సత్యనారాయణ, పవన్, సునీల్ - యుసుఫ్‌గూడ, మార్చి 25(ఆంధ్రజ్యోతి)


హోలీ సంబరాల్లో చిన్నారులు


మిద్దెపై హోలీ సంబరాల్లో విద్యార్థులు


రాజ్‌నగర్‌లో యువకులు


మాజీ కార్పొరేటర్ శేషుకుమారి నివాసంలోహోలీ ఆడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ శేణులు


హోలీ సంబరాల్లో యువకులు, చిన్నారులు



స్వర్ణ దేవాలయంలో గౌర పూర్ణిమ

బంజారాహిల్స్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): చైతన్య మహాప్రభు అవతరణ దినోత్సవం సందర్భంగా గౌరపూర్ణిమ వేడుకలు సోమవారం బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-12లోని స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ)దేవాలయంలోని హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాధాకృష్ణులకు నితాయ్ గౌరాంగ అష్టోత్తరశత కలశ మహాభిషేకం, అనంతరం 56 రకాల వంటకాలతో చప్పన్ బోగ్ నిర్వహించారు. మహా పల్లకి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యగౌరచంద్రదాస తదితరులు పాల్గొన్నారు.


రాధాకృష్ణులకు అభిషేకం చేస్తున్న అర్చకులు

వైన్‌షాపులు క్లోజ్.. బెల్ట్ షాపులు ఓపెన్

(5వ పేజీ తరువాయి)

లోయర్ ధూల్‌పేట్, ఇందిరానగర్, గుప్నానగర్ తదితర ప్రాంతాల్లోని బెల్ట్‌షాపుల్లో పెద్దఎత్తున మద్యం విక్రయాలు జరిగాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు పెద్దఎత్తున అమ్మకాలు సాగాయి. బహిరంగంగా విక్రయాలు జరిపినా, అవైపు పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదు. సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగరేణి కాలనీలో మద్యం ఏరులై పారింది. క్వాటర్ బాటిల్ మీద రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేశారు. వీధుల్లోనే కొందరు మహిళలు పోటీపడి మరీ విక్రయాలు జరిపారు.

మత్తులో జోగిన ఎక్సైజ్ శాఖ అధికారులు

నగరంలోని పలుప్రాంతాల్లో వైన్‌షాప్ నిర్వాహకులే హోలీ వేళ.. బెల్ట్ షాపులను తెరిచారు. మద్యం విక్రయాలన్నీ ఆయా ఎక్సైజ్‌శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరిగాయనే ఆరోపణలున్నాయి. నాచారంలోని ఓ వైన్‌షాపు నిర్వహకులు కూడా సమీపంలోని ఓ ఇంట్లో నుంచి విక్రయాలు జరుపగా, అంబర్‌పేట, ముషీరాబాద్‌లోనూ కొందరు వైన్‌షాపు నిర్వాహకులు అమ్మకాలు జరిపినట్లు తెలిసింది. లంగర్‌హౌజ్‌లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ యజమానే సమీపంలోని ఓ గోదాంలో మద్యం ఏర్పాటు చేసి జోరుగా విక్రయించినట్లు సమాచారం. అదేవిధంగా గచ్చిబౌలిలోని ఓ పబ్ నిర్వహకుడు కూడా ఓ వాహనంలో మద్యం అమ్మకాలు సాగించారు. ఇలా నగరం నలుమూలాల హోలీ వేళ.. మద్యం విక్రయాలు పెద్దఎత్తున జరిపారు.

స్వర్ణ నంది పురస్కారాలు ప్రదానం


నటి జ్యోతిరెడ్డిని సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రతిభను గుర్తించి పురస్కారాలతో సత్కరించడం వల్ల వారిని మరింత ఉత్సాహంగా పనిచేసేలా చేస్తుందని తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో నిష్ణాతులైన పలువురికి స్వర్ణ నంది పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోలేటి దామోదర్ గుప్తా పురస్కారగ్రహీతలను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ ఆర్ట్స్ అకాడమీ విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కళాకారులను ప్రోత్సహించే విధంగా స్వర్ణ నంది పేరిట పురస్కారాలు ప్రదానం చేయడం సంతోషకరమని అన్నారు. కళలు, కళాకారులను అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. ప్రభుత్వంతో పాటు సాంస్కృతిక సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు నాట్య గురువులను సత్కరించుకోవడం అభినందనీయమని అన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ రికార్డు స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు రమణారావు, లలితారావు, జ్యోతిరెడ్డి, నటులు విష్ణు ప్రియ, సిద్దార్థ్, దైవజ్ఞ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప జన్మనక్షత్ర వేడుకలు



శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం అయ్యప్ప జన్మనక్షత్ర వేడుకలు కనులపండువగా జరిగాయి. స్వామి వారికి ప్రత్యేక సుప్రభాత సేవ అనంతరం గణపతి హోమం, నెయ్యితో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పడి పూజ అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ ఈవో లావణ్య, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, రామకృష్ణ శర్మ, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.
- బంజారాహిల్స్, మార్చి 25(ఆంధ్రజ్యోతి)

రోడ్డుకు అడుగున్నర ఎత్తులో బాక్స్ డ్రెయిన్



ఖైరతాబాద్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ బీజేఆర్ నగర్‌లో వర్షపునీరు నిలువ ఉండకుండా జీహెచ్‌ఎంసీ రూ. 23 లక్షలతో బాక్స్ డ్రెయిన్ పనులు చేపడుతోంది. బాక్స్ డ్రెయిన్ పనులు రోడ్డు కంటే ఎక్కువ ఎత్తు చేపట్టడంతో రోడ్డు కంటే ఇళ్లు చాలా కిందకు ఉండడం వల్ల వర్షం నీరు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాదారులు, స్థానికులు కూడా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీజేఆర్ నగర్‌లో లెవల్స్ కలవకపోవడంవల్ల బాక్స్ డ్రెయిన్ పనులు కొంత ఎత్తుగా చేయాల్సివచ్చిందని ఖైరతాబాద్ సర్కిల్-17 డీఈఈ కృష్ణ చైతన్య తెలిపారు. ఆ లెవల్ వరకు సీసీ రోడ్డువేసి మధ్యలో వర్షపునీరు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని ఆయన చెప్పారు.


బీజేఆర్ నగర్‌లో రోడ్డు కంటే ఎత్తుగా చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులు

డ్రైనేజీ.. లీకేజీ

- శాశ్వత పరిష్కారం చూపని అధికారులు
- ఇబ్బంది పడుతున్న స్థానికులు, వాహనదారులు

మాదాపూర్‌లో నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే దుర్గం చెరువు రోడ్ల పక్కన విపరీతమైన దుర్వాసన వస్తోంది. ఈ ప్రాంతంలో రాకపోకలు జరపాలంటే ప్రజలు ముక్కు మూసుకుంటే గాని వెళ్లలేని పరిస్థితి. ఇక ఆ ప్రాంతంలో నివాస ముండే ప్రజల అవస్థలు వర్ణనాతీతం.




దుర్గం చెరువు రోడ్డులో లీక్ అవుతున్న మురికినీరు, రోడ్డుపై పారుతున్న మురుగునీరు

మోతినగర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని దుర్గం చెరువు రోడ్డు పొడవునా డ్రైనేజ్ లీకేజీ అవుతున్నది. ఏడాదికిపైగా ఈ సమస్యతో స్థానికులతో పాటు వాహనదారులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఈ మురికి నీరు కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. రాత్రి సమయాల్లో రోడ్డుపై ప్రవహించే మురికి నీరు సరిగా కనపడక రోడ్లపై పాచి పేర్కొనడంవల్ల ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ అధికారులకు ఈ సమస్య కనిపించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.

ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

కిషన్‌రెడ్డి గెలుపుకోసం మాదిగలంతా కష్టపడి పనిచేయాలి

బౌద్ధనగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లోకసభ ఎన్నికలో మాదిగలకు నమ్మకద్రోహం చేసే పార్టీల భరతం పడతామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ అన్నారు. సోమవారం మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పీ) హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లికార్జున్‌మాదిగ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ న్యూఅశోక్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సికింద్రాబాద్ లోకసభ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ముప్పై సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉన్నారని, కిషన్‌రెడ్డి గెలుపుకోసం మాదిగలంతా కష్టపడి పనిచేయాలన్నారు. మంగళవారం ముదిరాజ్‌భవన్‌లో తలపెట్టిన సికింద్రాబాద్ పార్లమెంట్ స్థాయి సదస్సుకు మందకృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, మాదిగలు, ఉపకులాలు అధికసంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.బిక్షపతిమాదిగ, కె.శేఖర్‌మాదిగ, టీవీ నర్సింహారావు, శివ, శివప్రసాద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దు



సీతాఫల్‌మండిలో చెత్తవేసే ప్రాంతంలో రంగుల ముగ్గులు వేసిన మహిళలు

బౌద్ధనగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని జీహెచ్ఎంసీ యూసిడీ అధికారిణి ధనశ్రీ కోరారు. సోమవారం సీతాఫల్‌మండి దేడ్ లాక్ భవనం వద్ద చెత్తవేసే ప్రాంతంలో స్థానిక మహిళ నాయకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక మహిళలతో కలిసి ముగ్గులు వేశారు. పారిశుధ్య ఆటోలోనే చెత్త వేయాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

'పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం'

ముషీరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆ పార్టీ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. సోమవారం భోలక్ పూర్‌లో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్ ఆధ్వర్యంలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా మైనార్టీ కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జైసింహ మాట్లాడుతూ.. సికింద్రాబాద్‌లో పద్మారావుగౌడ్‌ను గెలిపించి బీఆర్ఎస్ సత్తా చాటుతామన్నారు. సమావేశంలో టి. పద్మారావుగౌడ్ కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు రామేశ్వర్‌గౌడ్, మైనార్టీ కమిటీ నాయకులు మున్వర్‌చాంద్, అబ్రార్ హుస్సేన్ ఆజాద్, ఖదీర్, మోహిన్, అక్లక్‌హుస్సేన్, గౌస్, జహిరుద్దీన్ సమర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

చిక్కడపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పలు ఆలయాల్లో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి, ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి ఆలయం, వివేక్‌నగర్ అంజనేయస్వామి ఆలయాల్లో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

'టెక్ మహీంద్రా' ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సులు

కుషాయిగూడ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి మొదలుకొని డిగ్రీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతకు టెక్ మహీంద్రా ఫౌండేషన్, 'క్యాడర్' సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, టైప్‌రైటింగ్, సాఫ్ట్ స్కిల్స్, ట్యాలీ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్ కోర్సుల్లో శిక్షణనిచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని వారు వివరించారు. అభ్యర్థులు 18 నుంచి 27ఏళ్లలోపు వయసు ఉండి, 4 నెలలపాటు కొనసాగే ఈ శిక్షణా కోర్సులో ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇతర వివరాలకై ఫోన్ 9100056583, 8885512037 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.



మహిళలను సన్మానించిన కేవీ రమణాచారి, సంధ్యారాణి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ముషీరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఐఏఎస్ విశ్రాంత అధికారి కేవీ రమణాచారి అన్నారు. సోమవారం ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభావంతులైన మహిళలను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి సంధ్యారాణి, సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్, మోహనకృష్ణ, పద్మ, విక్టోరియా, దివ్యా తేజస్వి, హేమలత, మల్లీశ్వరి పాల్గొన్నారు.



తార్నాకలోని తన నివాసంలో సోమవారం జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న జీహెచ్ఎంసీ మాజీ మేయర్ కార్తీకా రెడ్డి



బండిమెట్‌లో బీఆర్ఎస్ నాయకుడు నాగులు ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



తార్నాకలోని తన క్యాంపు కార్యాలయం ఆవరణలో సోమవారం జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి

హోలీ.. రంగుల కేళీ

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో సోమవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. ముందురోజు రాత్రి కాముని దహనంతో ప్రారంభమై మరుసటి రోజు 'హోలీ హోలీల రంగ హోలీ' అంటూ పాటలు పాడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను జరుపుకోవటం అనాదిగా వస్తోంది. ఈ క్రమంలో మహిళలు, పురుషులు, యువత, చిన్నారులు వయసుతో తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



చాచా నెహ్రూనగర్‌లో చిన్నారులు



మాజీ కార్పొరేటర్ శేషుకుమారి నివాసంలో హోలీ ఆడుతున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



పాన్‌బజార్‌లో కామ దహనం చేస్తున్న బస్తీవాసులు



అడ్డగుట్టలో జరిగిన హోలీ సంబురాలలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట రాజు సాగర్, అనంత కృష్ణారావు, లీగల్ నవీన్, రవి శంకర్, సాయి, కార్తీక్



బోయగూడలో హోలీ సంబురాలలో యువత, చిన్నారులు



పద్మారావునగర్ జీహెచ్ఎంసీ పార్కులో హోలీ సంబురాలలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

రోడ్డుకు అడుగున్నర ఎత్తులో బాక్స్ డ్రెయిన్





బీజేఆర్ నగర్‌లో రోడ్డు కంటే ఎత్తుగా చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులు

ఖైరతాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ బీజేఆర్ నగర్‌లో వర్షపునీరు నిలువ ఉండకుండా జీహెచ్ఎంసీ రూ. 23 లక్షలతో బాక్స్ డ్రెయిన్ పనులు చేపడుతోంది. బాక్స్ డ్రైన్ పనులు రోడ్డు కంటే ఎక్కువ ఎత్తు చేపట్టడంతో రోడ్డు కంటే ఇళ్లు చాలా కిందకు ఉండడం వల్ల వర్షం నీరు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాదారులు, స్థానికులు కూడా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బీజేఆర్ నగర్‌లో లెవల్స్ కలవకపోవడం వల్ల బాక్స్ డ్రైన్ పనులు కొంత ఎత్తుగా చేయాల్సివచ్చిందని ఖైరతాబాద్ సర్కిల్-17 డీఈఈ కృష్ణ చైతన్య తెలిపారు. ఆ లెవల్ వరకు సీసీ రోడ్డువేసి మధ్యలో వర్షపునీరు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని ఆయన చెప్పారు.

వైన్‌షాపులు క్లోజ్.. బెల్ట్ షాపులు ఓపెన్

(5వ పేజీ తరువాయి)

లోయర్ ధూల్‌పేట్, ఇందిరానగర్, గుప్తానగర్ తదితర ప్రాంతాల్లోని బెల్ట్‌షాపుల్లో పెద్దఎత్తున మద్యం విక్రయాలు జరిగాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు పెద్దఎత్తున అమ్మకాలు సాగాయి. బహిరంగంగా విక్రయాలు జరిపినా, ఆవైపు పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదు. సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగరేణి కాలనీలో మద్యం ఏరులై పారింది. క్వాటర్ బాటిల్ మీద రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేశారు. వీధుల్లోనే కొందరు మహిళలు పోటీపడి మరీ విక్రయాలు జరిపారు.

మత్తులో జోగిన ఎక్సైజ్ శాఖ అధికారులు

నగరంలోని పలుప్రాంతాల్లో వైన్‌షాప్ నిర్వాహకులే హోలీ వేళ.. బెల్ట్ షాపులను తెరిచారు. మద్యం విక్రయాలన్నీ ఆయా ఎక్సైజ్‌శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరిగాయనే ఆరోపణలున్నాయి. నాచారంలోని ఓ వైన్‌షాపు నిర్వహకులు కూడా సమీపంలోని ఓ ఇంట్లో నుంచి విక్రయాలు జరుపగా, అంబర్‌పేట, ముషీరాబాద్‌లోనూ కొందరు వైన్‌షాపు నిర్వాహకులు అమ్మకాలు జరిపినట్లు తెలిసింది. లంగర్‌హౌజ్‌లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ యజమానే సమీపంలోని ఓ గోదాంలో మద్యం ఏర్పాటు చేసి జోరుగా విక్రయించినట్లు సమాచారం.

అదేవిధంగా గచ్చిబౌలిలోని ఓ పబ్ నిర్వహకుడు కూడా ఓ వాహనంలో మద్యం అమ్మకాలు సాగించారు. ఇలా నగరం నలుమూలాల హోలీ వేళ.. మద్యం విక్రయాలు పెద్దఎత్తున జరిపారు.

వ్యక్తి అదృశ్యం

మదీన, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి తిరిగిరాని సంఘటన కామాటిపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషాకు చెందిన సుభాచంద్(40), సుప్రభ చంద్ భార్యాభర్తలు. వీరు ఏడాదిన్నర క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి కామాటిపురా మహరాజ్‌గంజ్‌లో నివాసముంటున్నారు. భార్యాభర్తలిద్దరూ కొద్దిదూరంలోని చందులాల్ బారాదరిలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తుంటారు. ఈ నెల 24న మధ్యాహ్నం భార్యాభర్తలు పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం సమయంలో సుభాచంద్ ఇంటినుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. ఆందోళన చెందిన భార్య సుప్రభచంద్ ఆయన కోసం ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో కామాటిపురా పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సుభాచంద్‌కు మతిస్థిమితం సరిగాలేదని పోలీసులు తెలిపారు.

బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో..



నవీన్

నిజాంపేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. డి.నవీన్(41) ప్రైవేట్ ఉద్యోగి. ప్రగతినగర్‌లోని చర్చి రోడ్డులోని సరానందిని ఎన్‌క్లేవ్‌లో ఉంటున్నాడు. ఈనెల 24వ తేదీన నేరేట్‌మెట్‌లోని తన సోదరుడు సురేష్‌వీర్ నివాసానికి వెళ్లి సాయంత్రం వచ్చాడు. అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో తన అపార్టుమెంట్ నుంచి బయటకు వెళ్లాడు. ఇప్పటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి నుంచి వెళ్లిన బాలుడు..



షహీబాజ్ అన్సారీ

పహడిషరీఫ్ మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు తిరిగిరాని సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాజహాన్ కాలనీకి చెందిన ఎండీ ఫక్రుద్దీన్ కుమారుడు, షహీబాజ్ అన్సారీ(15) ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రయిన తిరిగిరాలేదు. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి ఫక్రుద్దీన్ సోమవారం బాలాపూర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్తకు తెలియకుండా అప్పులు

- భార్యపై కత్తితో దాడి

జవహర్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): భర్తకు తెలియకుండా భార్య అప్పులు చేయడంతో కోపోద్రిక్తుడైన భర్త భార్యపై కత్తితో దాడి చేసిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన ఇందిర(39) భర్త పెద్దబ్బాయి, ఇద్దరు పిల్లలతో కలిసి జవహర్‌నగర్ సంతోష్‌నగర్‌లో నివసిస్తున్నారు. ఆమె నాటుకోడి చికెన్ సెంటర్ నిర్వహిస్తుండగా.. పెద్దబ్బాయి లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దంపతుల మధ్య తగాదాలతో పెద్దబ్బాయి మూడేళ్లుగా కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. ఇటీవల భార్యాభర్తల మధ్య సయోధ్య కుదరడంతో మూడు నెలల నుంచి కలిసి ఉంటున్నారు. భర్తకు తెలియకుండా ఇందిర నాలుగు లక్షల రూపాయలు అప్పు చేసింది. అప్పు ఇచ్చిన వారు ఇంటికి వస్తుండడంతో పెద్దబ్బాయి భార్యను నిలదీశాడు. సోమవారం చికెన్ షాపు వద్ద ఉన్నప్పుడు మాటామాటా పెరగడంతో భర్త భార్యపై కత్తితో దాడిచేశారు. చేతికి, తలపై తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 అంబులెన్స్‌లో గాయపడిన ఇందిరను ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

వనస్థలిపురం : హాస్టల్‌లో ఉంటున్న యువకుడు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నెల్లూరు జిల్లా కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన వర్ల కిరణ్‌కుమార్(26) హస్తినాపురంలోని సాహితీ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ మయూరి కమ్యునికేషన్స్‌లో పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చిన కిరణ్‌కుమార్ గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. సోమవారం ఉదయం వరకు తలుపు తెరవకపోవడం, పక్కరూమువాళ్లు తలుపు కొట్టినా తీయకపోవడంతో హాస్టల్ నిర్వాహకులు వెంటిలేటర్ నుంచి చూడగా, ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించాడు. హాస్టల్ నిర్వాహకుడు పోలీసులకు సమాచారమందించడంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కిరణ్ తల్లిదండ్రులకు సమాచారమందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

డ్రైనేజీ.. లీకేజీ

- శాశ్వత పరిష్కారం చూపని అధికారులు
- ఇబ్బంది పడుతున్న స్థానికులు, వాహనదారులు

మాదాపూర్‌లో నిత్యం రాకపోకలతో ఆ రోడ్లు రద్దీగా ఉంటాయి. ఇంత రద్దీగా ఉండే ఈ రోడ్ల పక్కన విపరీతమైన దుర్వాసన వస్తోంది. ఈ ప్రాంతంలో రాకపోకలు జరపాలంటే ప్రజలు ముక్కు మూసుకుంటే గానీ వెళ్లలేని పరిస్థితి. ఇక ఆ ప్రాంతంలో నివాసముండే ప్రజల అవస్థలు వర్ణనాతీతం.





దుర్గం చెరువు రోడ్డులో లీక్ అవుతున్న మురికినీరు, రోడ్డుపై పారుతున్న మురుగునీరు

మోతినగర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని దుర్గం చెరువు రోడ్డు పొడవునా డ్రైనేజీ లీకేజీ అవుతున్నది. ఏడాదికిపైగా ఈ సమస్య వల్ల స్థానికులతో పాటు వాహనదారులు అనారోగం బారిన పడుతున్నారు. ఈ మురికినీరు కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. రాత్రి సమయాల్లో రోడ్డుపై ప్రవహించే మురికి నీరు సరిగా కనపడక రోడ్లపై పాకురు పెరిగి ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ అధికారులకు ఈ సమస్య కనిపించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

29న టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

రాంనగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 29న నిర్వహిస్తున్నామని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి. సాయిబాబా తెలిపారు. సోమవారం దోమలగూడలో నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంద్భంగా పలు సేవా కార్యక్రమాలతోపాటు పార్టీ పతాకావిష్కరణ చేస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు జి.యాదగిరిరావు, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.